## ఇది స్త్రీ పురుషులిద్దరికి వర్తించినప్పుడు ఎవరు ఎవరికి లోబడాలి?

**Key Term**
**ὑποτάσσω**
***hypotasso* = Submit**

**సంఘములోనైనా గృహములోనైనా**
**స్త్రీ పురుసులిద్దరూ ఒకరికొకరు లోబడాలి!**
ప్రభువుయొక్క హృదయాన్ని ఆయన ధీనత్వపు వైఖరిని పరిచర్యను ప్రలిఫలింప చేయుటకు క్రైస్తవులకు ఒక మంచి అవకాశమున్నది. మనము ఇతరులపై అధికారామును చూపగోరితే, లోకాన్ని పోలి వుంటాము. లోకానికి పరస్పర విధేయత అర్ధము కాదు. ఎఫెసీ 5:21లో పౌలు విశ్వాసులకు కొన్ని ఆదేశాలిచ్చాడు.

### "క్రీస్తునందు భయముతో ఒకనినొకడు లోబడియుండుడి"

**మూలవాక్యము - ఎపెసీ. 5:21**
పౌలు ప్రసంగమందు ఇదొక మూలవాక్యముగా పరిగణించబడుచూ గొప్ప విశిష్టతను సంపాదించుకున్నది. ఈ వచనము "ఆత్మ పూర్ణులైయుండుడి"అనే ఆదేశముతో అవనాభావ సంబంధాలును కలిగివంటూ అదే సమయములో కుటుంబానికి ఒక సాంకేతిక చిహ్నంగా ఎంచబడుచున్నది. "ఒకనినొకడు ఆచరణాత్మకముగా లోబడుటను" గూర్చి క్రీస్తుప్రభువు మరియు సంఘము విషయమై ఈ క్రింది వచనాలు తెలియచేయుచున్నాయి. మనము యేసు అడుగుజాడలలో నడిచేవారము గనుక ఆయనయందు ఒకరికొకరము లోబడవలసినవారమై యున్నాము.

### స్త్రీ పురుషులలో లోబడుట అనునది కేవలం ఒక్క వైపేనా? లేదు!

**పౌలు ఆజ్ఞాపించినది ఎవరికి?**
ఎఫెసీ 5:21-33లో ఆజ్ఞార్ధక ప్రయోగమైన ఆదేశాలు స్త్రీలకు ఇవ్వబడలేదు గాని పురుషులకు మాత్రము మూడు ఆజ్ఞలు ఇవ్వబడినాయి. భర్తలు తమ భార్యలను ప్రేమింపవలెను (5:25, 28,33). మరియు కుటుంబ సాంకేతిక విషయములో మరో రెండు ఆజ్ఞలు భర్తలకు (6:4) అనగా మొత్తము ఐదు ఆజ్ఞలు పురుషులకు ఇవ్వబడినాయి. పిల్లలకు రెండు, దాసులకు ఒకటి ఇవ్వబడినాయి. స్త్రీలకు మాత్రము ఏమి ఇవ్వబడలేదు. స్త్రీల విషయమై చెప్పబడిన క్రియాపదాలు గ్రీకునందు ముందున్న వచనము నుండి పరోక్షముగా సూచించే పదాలుగా వున్నాయి. ఈ వాక్యభాగము